

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,12 జూన్ 2025 | 8 పేజీలు


## రాజమహేంద్రవరాన్ని
# స్పోర్ట్స్ హబ్‌గా తీర్చడమే లక్ష్యం

: ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
– క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం
: ఎమ్మెల్సీ సోము వీర్రాజు
– దేశంలో ఉత్తమ క్రీడా పాలసీగా ఏపీ స్పోర్ట్స్ పాలసీ
: శాప్ చైర్మన్ రవి నాయుడు
– మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి : కమిషనర్ కేతన్ గార్గ్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాజమహేంద్రవరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. గోదావరి పుష్కరాలు ఇండోర్‌స్పోర్ట్స్‌కాంప్లెక్స్ ప్రారంభోత్సవం 2వడివిజన్ వెంకట్రామయ్య నగర్ నందు బుధవారం ఘనంగా జరిగింది.ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సభాధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు,శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు, నగర కమిషనర్ కేతన్ గార్గ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసేపు టేబుల్ టెన్నిస్, షూటింగ్, క్యారమ్స్,చెస్ ఆడి అందరిలో ఉత్తేజాన్ని నింపారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శీనివాస్ ప్రసంగిస్తూ.. రాజమహేంద్రవరం చరిత్రలో గోదావరి పుష్కరాలు ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఓ మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని మౌలిక సదుపాయాలతో పాటు ఈసారి క్రీడలను కూడా అందుబాటులోకి తీసుకురావాలనే ఆలోచనతో ఈఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రూ. 1.91 కోట్ల మున్సిపల్ సాధారణ నిధులు మరియు రూ.1.50 కోట్ల శాప్ నిధులు కలిపి మొత్తం రూ.3.41 కోట్లతో ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇందులో కేరమ్స్,చెస్,టేబుల్‌టెన్నిస్,షూటింగ్, స్నూకర్ బిలియర్డ్స్‌తో పాటు జిమ్‌కూడా ఉన్నట్లు వెల్లడించారు.ఈస్పోర్ట్స్ కాంప్లెక్స్ ద్వారానగరపాలకసంస్థకు ఏటా రూ.10లక్షల ఆదాయం సమకూరనుందని తెలిపారు. గడిచిన ఏడాది కాలంలో రాజమహేంద్రవరంలో సుమారు రూ. 150 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు.ఈ ఏడాది మరో రూ.100 కోట్ల పనులు చేపట్టబోతున్నట్లు చెప్పారు.

- తరువాయి 2లో..

## లోకహితం కోసం
# చండీ హెూమం

–డా. ఫణిశర్మ



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** వేద విజ్ఞాన ప్రతిష్ట ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రామారావుపేటలో ఉన్న ప్రతిష్టాన కార్యాలయ ప్రాంగణంలో చండీ హెూమాన్ని ఘనంగా నిర్వహించినట్లుగా ప్రతిష్టాన ప్రధాన ప్రతినిధి ప్రముఖ జ్యోతిష పండితులు, బాలా త్రిపురసుందరి జ్యోతిష వేదిక్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ పుసులూరి ఫణిశర్మ తెలియజేశారు. వేద విజ్ఞాన ప్రతిష్టానం వ్యవస్థాపకులు గురువుగారు శ్రీశ్రీశ్రీ విద్యా పాదుక త్రిపురానందనాథ, డాక్టర్ చెరుకుపల్లి లక్ష్మీనరసింహశర్మ ఆశయాలు ముందుకు తీసుకెళ్లే క్రమంలో ప్రతి పౌర్ణమికి జరిగే హెూమాలు క్రమంలో జ్యేష్ఠ పౌర్ణమి లోకహితం కోసం సమాజ శ్రేయస్సు కోసంచండీ హెూమాన్ని నిర్వహించామన్నారు.ఈ హెూమం నిర్వహణ

- తరువాయి 2లో..

## విద్యార్థి విద్యార్థులకు అసౌకర్యం లేకుండా
# అన్ని వసతులు కల్పించాలి..

– జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్ననేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులు ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిధిలోని టానేలంక గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి ఇటీవల చేపట్టిన అభివృద్ధి మరమ్మత్తు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పర్యటనలో భాగంగా గురుకుల పాఠశాలను సందర్శించిన సమయంలో పలు పనులు చేపట్టాలని

- తరువాయి 2లో..

## అభివృద్ధి కార్యక్రమాలకు
# భూమి పూజ చేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల..



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. బుధవారం ఏలేశ్వరం మండలంలో అభివృద్ధి కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సత్య ప్రభ, ఆలయం ఎదుట మండల ప్రజా పరిషత్ నిధులైన 20 లక్షల

- తరువాయి 2లో..

## అతి త్వరలోనే నిడదవోలు పట్టణంలో
# 100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన

– రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** నిడదవోలు పట్టణంలోని 30 పడకల ఆస్పత్రిని రాబోయే రోజుల్లో 100 పడకలఆస్పత్రిగా ఏర్పాటు చేసి తీరుతామని, ఇప్పటికే ఆదిశగా గట్టి ప్రయత్నం చేస్తున్నామని, అతి త్వరలోనే శంకుస్థాపన చేయనున్నామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. బుధవారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరంలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో ఆధునికీకరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని( బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్)మంత్రి దుర్గేష్ స్వయంగా ప్రారంభించారు. అంతకుముందు పెరవలిమండలం కానూరులో, నిడదవోలు మండలం సమిశ్రగూడెం గ్రామాల్లో పర్యటించిన మంత్రి కందుల దుర్గేష్ స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రభవనాల్లో అదనంగా రూ.9.83 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన 6పడకల యూనిట్‌లను అదేవిధంగా ఎమర్జెన్సీ కోవిడ్ రెస్పాన్స్ పాయింట్ (ఈసీఆర్‌పీ)లనుజిల్లాకలెక్టర్ పి.ప్రశాంతితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమపోస్టర్‌ను విడుదలచేశారు. బాలలచే కేక్‌కట్ చేయించారు. ఈసందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గంలోఆరోగ్యకేంద్రాలను విస్తృతపరచడం, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడం, దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారం, గుంతలులేని రహదారులు ఉండాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నా మన్నారు. నేడు నిడదవోలు, ఉండ్రాజవరం,పెరవలి మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తాము ప్రారంభించిన భవనాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత చేరువవుతాయని విశ్వసిస్తున్నామన్నారు. ప్రతి గ్రామానికి ప్రాథమిక

- తరువాయి 2లో..

# రాజమహేంద్రవరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ఇది కేవలం ఆరంభం మాత్రమేనని..రానున్న రోజుల్లో నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపే దిశగా పనులు చేపడతామన్నారు. అలాగే ఖేలో ఇండియా ద్వారా లారిస్టాండ్‌లో సుమారు రూ.50 కోట్లతో మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నగరపాలక సంస్థ నుంచి కేంద్రానికి ఇప్పటికే డీపీఆర్ కూడా సమర్పించడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం పెరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా క్రీడాసంస్కృతిని పెంపొందిం చేందుకు కేంద్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని.. 'ఖేలో ఇండియా' కార్యక్రమం ఓఅద్భుతమైన ఆలోచన అని పేర్కొన్నారు. క్రీడాకారుల్లోని సామర్థ్యాన్ని గుర్తించడం, ప్రోత్సహించడం, అవసరమైన వసతుల కల్పన ద్వారా ప్రపంచ క్రీడాయవనికపై భారతదేశ కీర్తిపతాకను రెపరెపలాడించేలా చేయడమేకార్యక్రమం ఉద్దేశమన్నారు.శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ..గోదావరి పుష్కరాల పేరుతో ఇండోర్‌స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తిరుపతి తర్వాత రాజమహేంద్రవరంలోనే రైఫిల్ షూటింగ్ ఉన్నట్లు చెప్పారు. మరోవైపు క్రీడల పట్ల మక్కువతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్రీడా రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు రవినాయుడు తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే మిన్నగా ఏపి స్పోర్ట్స్ పాలసీని రూపొందించడమే ఇందుకు నిదర్శనమన్నారు. గ్రామ స్థాయి నుంచి క్రీడల ప్రోత్సాహకానికి అవసరమైనప్రణాళికను పాలసీలో పొందుపరి చారన్నారు. ఇప్పటి వరకు ఉద్యోగాల్లో ఉన్న క్రీడా కోటా రిజర్వేషన్ ను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్‌సాధించిన వారికి రూ. 7కోట్ల నగదు ప్రోత్సాహంతో పాటు గ్రూప్ 1 ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. తాజా డీఎస్సీ నోటిఫికేషన్ కింద క్రీడా కోటాలో 421 పోస్టులను కేటాయించినట్లు వెల్లడించారు. క్రీడా రంగంలో రాణిస్తూ రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలలో పతకాలు సాధించిన వారికి ప్రభుత్వ పరంగా అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలియజేశారు. అలాగే రానున్న రోజుల్లో రాజమహేంద్రవరంలో వాటర్ గేమ్స్ ను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని రవినాయుడు తెలిపారు. కమిషనర్ కేతన్‌గార్గ్‌మాట్లాడుతూ..ప్రభుత్వంక్రీడలకుఅధిక ప్రాధాన్య తని స్తోందని..అవసరమైన మైదానాలను అభివృద్ధి పరచడంతో పాటు క్రీడాకారులు తమప్రతిభను ప్రదర్శించడానికి కావలసినఅన్నీ అవకాశాలు ను కల్పిస్తోందన్నారు.నగరంలోని యువతలో దాగిఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకుఈఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ దోహదపడుతుందన్నారు. కనుక ప్రజలుఈఅవకాశాన్ని సద్వినియోగ పరచుకోవలసిందిగా కోరారు. అలాగే రాజమహేంద్రవరం నగరాన్ని అన్నివిధాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నట్లు కమిషనర్ తెలిపారు.

## బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి

కాకినాడ,మేజర్‌న్యూస్:డిఎం& హెచ్‌వో డా. జె.నరసింహనాయక్‌ను బుధవారం ఏపిఎన్‌జిజివో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు కలిసి,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని మెడికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులబదిలీలకు సంబంధించిబదిలీలు పారదర్శకం గా నిర్వహించాలని కోరారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని మెడికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ఏపిఎన్‌జిజివో అసోసియేషన్‌లో ఆఫీస్ బేరర్స్‌గా పనిచేయుచున్న ఉద్యోగులను వారు ఆఫీస్ బేరర్‌గా జాయిన్ అయినప్పటి నుండి 9 సంవత్సరాల వరకు అదే స్టేషన్లో పనిచేయటకు ప్రభుత్వం వారు ఇచ్చిన క్లారిఫికేషన్‌ను ఆయనకు వివరించి బదిలీలు పారదర్శకంగా చేయాలని దానికి సంబంధించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎపిఎన్‌జిజివో అసోసియేషన్ తరఫున రెప్రెజెంటేషన్ ఇచారు. కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏ.పీ.ఎన్.జి.జి.ఓ అసోసియేషన్ అధ్యక్షులు గుద్దటి రామ్మోహన్‌రావు, కార్యదర్శి కామ్రేడ్ పేపకాయల వెంకటకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, ఉమ్మడి తూ.గో. జిల్లా సహాధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తిబాబు, సరేళ్ళ చంద్రరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎరుబండి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి చార్లెస్ పాల్ మరియు కాకినాడ టౌన్ యూనిట్ అధ్యక్షులు అరదాడి సత్తిరాజు పాల్గొన్నారు.

# అతి త్వరలోనే నిడదవోలు పట్టణంలో
# 100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన

మొదటిపేజీ తరువాయి

ఆరోగ్య సదుపాయం అందేలా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. అదనపు భవనాల ప్రారంభోత్సవంలో భాగంగా రోగుల నిర్ధారణకు, రోగుల రుగ్మతలకు అందించే చికిత్సలకు ఉపయోగపడే పాథాలజీ ల్యాబ్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజారోగ్యంపై సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ లు ప్రత్యేక దృష్టిసారించారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రతి చోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అప్ గ్రేడ్ చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారన్నారు.

**-ముందుచూపుతో పీహెచ్ సీల్లో ఎమర్జెన్సీ కోవిడ్ రెస్పాన్స్ పాయింట్ (ఈసీఆర్ పీ) ఏర్పాటు**

గతంలో కరోనా విపత్కర పరిస్థితులు దగ్గరగా చూశామని, తద్వారా ఎంత ఇబ్బందులు పడ్డామో మంత్రి దుర్గేష్ గుర్తుచేస్తూ వివరించారు. గతంలో కోవిడ్ బారిన పడిన వారిని వేరే ప్రాంతానికి తరలించి ఐసోలేషన్ లో ఉంచి చికిత్స అందించేవాళ్లని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం ఈ సదుపాయాన్ని ఆయా గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉన్న పీహెచ్ సీల్లోనే ఐసోలేషన్ సెంటర్లుగా ఉపయోగపడేలా ఎమర్జెన్సీ కోవిడ్ రెస్పాన్స్ పాయింట్ (ఈసీఆర్ పీ) ను ఏర్పాటు చేసిందన్నారు.

**-నాడు అధ్వాన్నమైన రహదారులు... నేడు అద్దంలా మారిన రోడ్లు**

గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో ఖండవల్లి గ్రామంలో కొత్త రోడ్లు వేయకపోగా పాత రోడ్లు మరమ్మత్తుకు నోచుకోలేక వాహనదారులు ప్రమాదాల బారిన పడిన దుర్భర పరిస్థితులు చూశామని మంత్రి దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అధ్వాన్న రోడ్లు దర్శనమిస్తున్నా తట్టెడు మట్టి కూడా వేయలేని దౌర్భాగ్య స్థితికి ఆ గుంతల రోడ్లే నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి చర్చించి నియోజకవర్గంలో ఇప్పటివరకు కేవలం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల క్రిందే దాదాపు రూ.31 కోట్లు ఖర్చు చేసి రోడ్లను వేశామన్నారు. లింకు రోడ్లను సీసీ రోడ్లుగా మార్చామన్నారు. ఇప్పటికే చాలా రోడ్లు ప్రారంభించామని, రాబోయే రోజుల్లో మరిన్ని రోడ్లు ప్రారంభించే ందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. పట్టణంలో, ఇతరత్రా మండలాల్లో మరిన్ని లింకు రోడ్లు ఏర్పాటు చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామన్నారు.

**-సుపరిపాలన అందిస్తోన్న కూటమి ప్రభుత్వం..**
**ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి**

సీఎం చంద్రబాబునాయుడు ప్రజలకు ఉపయోగపడే పథకాల ద్వారా శాశ్వత పరిష్కారం తీసుకొచ్చే ఆలోచనలను చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో మంత్రిగా పదవి స్వీకారం చేసి ఏడాది అవుతున్న సందర్భంగా తాము సంవత్సర కాలంగా చేసిన పనులు ఆనందాన్ని నింపుతున్నాయన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ఏడాది కాలంలోనే రోడ్ల విషయంలో తాము విజయం సాధించామన్నారు. ఇది కక్ష సాధింపు ప్రభుత్వం కాదని ప్రజల ప్రభుత్వమని అభివర్ణించారు. ప్రజల అవసరాలు గుర్తించి ప్రణాళికాబద్ధంగా సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నియోజకవర్గాన్ని శేషారావుతో కలిసి సర్వతోముఖాభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

**-సీఎం చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధికి సూక్ష్మ ప్రణాళికలు**

స్థానికంగా ప్రజలంతా చర్చించుకొని తమ గ్రామానికి, మండలానికి, నియోజకవర్గానికి ఏం కావాలో నిర్ధారించుకొని ప్రభుత్వానికి పంపించడం ద్వారా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. వాటినే ప్రణాళికలుగా ప్రభుత్వం తయారు చేస్తుందన్నారు.గొప్ప విజనరీగా పేరొందిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో తన రాజకీయ చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా ప్రజల ఆలోచనల నుండి ప్రణాళికలు తయారుచేసే ప్రభుత్వాన్ని ప్రస్తుతం చూస్తున్నామన్నారు. ఇప్పటికే వివరాలు సేకరించామన్నారు.

## లోకహితం కోసం చండీ హోమం

మొదటిపేజీ తరువాయి

వల్ల ఎక్కడ చండీ పారాయణ మరియు హోమాలు జరుగుతాయో అక్కడ దుర్భిక్షం ఉన్నదని దుఃఖం అనే దరిదాపుల్లో రాదని ఆ ప్రాంతంలో అకాల మరణాలుగాని అకాల వర్షాలు గాని సంభవించవని చెప్పారు లోక కళ్యాణం సర్వజనులహితం కోసం పరబ్రహ్మ స్వరూపిణి అయిన చండికా పరమేశ్వరులను పూజించడం వలన ఎంతో మేలు జరుగుతుందన్నారు కలియుగంలో చండీ పారాయణ మరియు హోమానికి మించిన శక్తివంతమైన అలా సాధన మరొకటి లేదని శాస్త్ర వచనముగా ఫణి శర్మ ప్రస్తావించారు సాధనకు చండీ హోమం ఉత్తమమైనదని 700 మంత్రాలతో కూడిన చండీస్తవ సతిని పారాయణ చేసి హోమం నిర్వహించడమే చండీ హోమం అని ఆయన అన్నారు దేశోభద్రవాలను శాంతిపరచడానికి గ్రహాల అనుకూలతకుఈహోమం నిర్వహించడం ఎంతో అవసరమని ఆయన చెప్పారు చండీ పారాయణ గాని హోమాన్ని గాని దర్శించిన శ్రవణం చేసిన ఎంతో పుణ్యం లభిస్తుంది అన్నారు ఇంతటి మహిమ కలిగిన హోమ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి అందరూ సహాయ సహకారాలు ప్రధాన కారణమని ఫణి శర్మ అన్నారు ఈ హోమాన్ని ప్రముఖ పండితులు శ్రీ శర్మ (ద్రాక్షారామం) మరియు దత్తాత్రేయ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ హోమ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు, నాగేశ్వరరావు, బలభద్ర శ్రీనివాస్, సత్తిబాబు, శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణమూర్తి, బ్లూ రైన్ హాస్పిటల్ అధికారి ఏవీఎస్ దుర్గాప్రసాద్, కాకినాడ మధ్యసభ కమిటీ కోశాధికారి వేముగంటి నరసింహారావు మొదలైనవారు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థి విద్యార్థులకు అసౌకర్యం లేకుండా అన్ని వసతులు కల్పించాలి..

మొదటిపేజీ తరువాయి

పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించడం జరిగిందన్నారు. ఆ మేరకు చేపట్టిన పనుల తీరును క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలిం చారు. పాఠశాల చుట్టూ తుప్పలు జెసిబి సహాయంతో తొలగించే పనులు స్టీల్ లెటర్లతో నేమ్ బోర్డులు ఏర్పాటు కిచెన్లోని బియ్యం కూరగాయలు కడిగిన నీరు అక్కడికక్కడే ఇంకిపోయేందుకు నిర్మించిన సంపులు పరిశీలించారు. కిచెను పాఠశాలలలో వాటి స్థానే కొత్త మోటార్లను ఏర్పాటు, అదేవిధంగా నూతనంగా ఏర్పాటు చేసిన మూడు ఇన్వర్టర్లను, 15 సీసీ కెమెరాలను పరిశీలించారు. లైట్లు, ఫ్యాన్లు రిపేరు పనులను ఎలక్ట్రికల్ పంపింగ్ సెప్టిక్ ట్యాంక్ క్యాంపస్ పెయింటింగ్, పెయింటింగ్‌పై కొటేషన్లు రెండు ఆరో ప్లాంట్లో రిపేరు పనులను తరగతి గదులు, మరుగుదొడ్లకు కొత్త తలుపులు, దోమలమెష్‌లు ఏర్పాటు పనులను ఆయన పరిశీలి ంచారు. గురుకులాలలో ప్రవేశించి విద్యాభ్యాసం చేసే బాలికలకు అన్ని వసతులు ఉండేలా ప్రిన్సిపల్ అధ్యాపకులు ఎప్పటికప్పుడు పరివేక్షిస్తూ ఉండాలని సూచించారు. ఈ యొక్క మరమ్మత్తు పరిశుభ్రత పనులు పటిష్టం చేస్తూ చుట్టుపక్కల పొలాల నుండి ఎలుకలు పాఠశాలలో ప్రవేశించకుండా ఎలుకల బెడద నివారణకై చర్యలు బలోపేతం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల సమస్యలపై ఆరా తీయగా ప్లే గ్రౌండ్ ఎత్తు చేయాలని ప్రిన్సిపల్ జిల్లా కలెక్టర్ వారిని కోరారు. ప్లే గ్రౌండ్ ఎత్తు పనులను ఇంజనీర్ ద్వారా చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ రాజ్ ఏఈ రాంజీ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గంగా భవాని, తాసిల్దార్ సుబ్బలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది, గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల..

మొదటిపేజీ తరువాయి

రూపాయలతో చేస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం తిరుమాలి అడ్డ రోడ్డు నుండి తిరుమాలి గ్రామం వరకు 78 లక్షల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం లింగంపర్తి గ్రామంలో నాబార్డ్ నిధులతో నిర్మించనున్న లింగంపర్తి, కొండ తిమ్మాపురం రహదారికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామంలో నూతనంగా నిర్మించిన గోశాలను ఎమ్మెల్యే ప్రభ ప్రారంభించారు. భద్రవరంలో లక్షల రూపాయలు, సిరిపురంలో పది లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.

సిరిపురంలో గోశాలను ప్రారంభించి గోశాలలో ఉన్న పశువులకు ఆహారం అందించి గోసేవ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ప్రోత్సాహంతో ఈ ఒక్కరోజే పది కోట్ల రూపాయలు నిధులతో వివిధ అభివృద్ధి పనులను నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట సీనియర్ నాయకులు జ్యోతుల పెదబాబు,సూతి బూరయ్య, మూది నారాయణస్వామి, బొదిరెడ్డి గోపి తదితరులు ఉన్నారు.

# 15న కాకినాడకు ఉడిపి స్వామీజీ రాక



**కాకినాడ, మేజర్ న్యూస్** : ఉడిపి శ్రీ శిరూర్ మఠాధిపతులు శ్రీ వేదవర్ధన తీర్థ స్వామీజీ ఈనెల 15 నుండి రెండు రోజులపాటు కాకినాడలో పర్యటన నిమిత్తం వస్తున్నారని శ్రీ రాఘవేంద్ర బృందావన సేవా సమితి ట్రస్ట్ కోశాధికారి వై.వెంకటేష్ మరియు రాఘవేంద్ర స్వామి బృందావన ప్రధాన అర్చకులు రవీంద్ర భట్ సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పర్యాయ పూర్వ భావి సంచారంలో భాగంగా కాకినాడకు ఈనెల 15వ తారీఖున సాయంత్రం ఐదు గంటలకు ఉడిపి శ్రీ శిరూరు పీఠాధిపతులు శ్రీశ్రీ వేద వర్ధన తీర్థ స్వామీజీ శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనానికి విచ్చేస్తున్నారని వారు తెలిపారు. 15వ తారీఖున సాయంకాలం ఐదు గంటలకి బృందావనానికి చేరుకున్న స్వామీజీ 6 గంటల నుండి 7 గంటల వరకు వారి పీఠం యొక్క ఉయ్యాల సేవ మరియు మిధున సంక్రమణ ప్రయుక్త భూతరాజ పూజ లు నిర్వహిస్తారు. అనంతరం భక్తులందరికీ అనుగ్రహ మంత్రాక్షత లను అందజేస్తారని వారి వివరించారు. 16వ తారీకు ఉదయం 11 గంటలకి స్వామీజీకి కి పాద పూజ చేసే వారు మరియు ముద్ర ధారణ కార్యక్రమాలు జరుగుతుందన్నారు. అనంతరం స్వామి వారి ప్రసాద వితరణ జరుగుతుందని, కావున యావన్మంది రాఘవేంద్ర స్వామి బృందావన భక్తులు మరియు మధ్వసభ కమిటీ సభ్యులు అందరూ విచ్చేసి స్వామీజీ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. వచ్చే సంవత్సరం 2026-27 రెండు సంవత్సరాలపాటు శ్రీ వేద వర్ధన తీర్థ స్వామీజీ పర్యాయం నిమిత్తం శ్రీకృష్ణుని వారిని పూజ చేసే నిమిత్తం ఉడిపిలోనే పర్యాయ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు.

# జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏరువాక కార్యక్రమం



**పెరవలి,మేజర్‌న్యూస్** : జే.డీ.ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏరువాకపౌర్ణమి సందర్భంగా జే.డీ.ఫౌండేషన్ అన్నవరప్పాడుశాఖ వారిచే వరుసగా ఏడవ సంవత్సరం ఏరువాక కార్యక్రమం జూన్ 11వ తేదీ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కామల,ముత్యాలవారి పాలెం, ఉమ్మిడివారిపాలెం,ఓదురివారిపాలెం గ్రామ రైతులకు జే.డీ.ఫౌండేషన్ అన్నవరప్పాడుశాఖ సభ్యులు పొప్పొప్పు వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు చిట్టిడి మూర్తిగారు,రేలంగి రాజేష్ గారు మరియు, బోలిశెట్టి సూర్యప్రకాష్,పంతం కృపాకర్రావు, పొప్పొప్పు శివలు రైతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులు చిట్టిడి సూర్యనారాయణ,నరుకుల తమ్మారావు,రేలంగి చిన్న వెంకన్న,తోరటి శ్రీనివాస్,ఉమ్మిడి లక్ష్మణరావు, ఉమ్మిడి సూర్య భాస్కర రావు,ముత్యాల నరసింహారావు,అడపా శ్రీనివాసరావులు, తదితరులు పాల్గొన్నారు.

# డైరెక్టరేట్‌లను పునర్వ్యవస్థీకరిస్తూ ఉత్తర్వులు జారీ

**కాకినాడ, మేజర్ న్యూస్** : జెఎన్‌టియుకె యూనివర్సిటీలో పరిపాలనా సంస్కరణల్లో భాగంగా ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్‌కె.ప్రసాద్ ఆదేశాల మేరకు యూనివర్సిటీలోని డైరెక్టరేట్‌లను పునర్వ్యవస్థీకరిస్తూ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్ బుధవారం ఉత్తుర్వులు జారీ చేశారు.

అకడమిక్ కరిక్యులమ్ డెవలప్‌మెంట్ మరియు రీసెర్చ్ స్కాలర్స్‌కై డైరెక్టరేట్ ఆఫ్ అకడమిక్స్‌ను, అనుబంధ కళాశాలలు మరియు స్వయంప్రతిపత్తి కళాశాలలకై డైరెక్టరేట్ ఆఫ్ అఫిలీయేషన్స్ & లీగల్ మ్యాటర్స్‌ను, పరీక్షల నిర్వహణ మరియు సర్టిఫికేషన్‌కై డైరెక్టరేట్ ఆఫ్ ఎవాల్యుయేషన్‌ను, విద్యార్థుల పాఠ్యేతర కార్యకలాపాలకై డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్‌ను, క్వాలిటీ అస్యూరెన్స్, కెపాసిటీ బిల్డింగ్, ర్యాంకింగ్ & అక్రిడిటేషన్‌కై డైరెక్టరేట్ ఆఫ్ ఐక్యూఏసి & కెపాసిటీ బిల్డింగ్‌ను, స్పాన్సర్డ్ రీసెర్చ్, ఇన్నోవేషన్స్, ఇంక్యుబేషన్ & ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీకై డైరెక్టరేట్ ఆఫ్ ఎస్ఆర్ఐఐఐసిను, ఐటి ఇన్‌ఫ్రా, ఇఆర్‌పి, ఇ-ఆఫీస్, ఎల్ఎంఎస్, ఆన్‌లైన్ లెర్నింగ్ (ఓఎల్) & ఓపెన్ డిస్టెన్స్ లెర్నింగ్ (ఓడిఎల్)కై డైరెక్టరేట్ ఆఫ్ ఐటి, ఓఎల్ & ఓడిఎల్‌ను, కార్పొరేట్, అలూమ్ని & ఇంటర్నేషనల్ రిలేషన్స్ (సిఏఐఆర్)కై డైరెక్టరేట్ ఆఫ్ సిఏఐఆర్‌ను, అడ్మిషన్స్, కామన్ ఎంట్రన్స్ టెస్టు (సెట్స్) & జాబ్ సెట్స్‌కై డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ & సెట్స్‌ను, యూనివర్సిటీలోని అకడమిక్ స్కూల్స్ & యూనిట్స్‌కై డైరెక్టరేట్ ఆఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ (ఐఎస్‌టి)లుగా ప్రస్తుతం ఉన్న డైరెక్టరేట్‌ల స్థానంలో వీటిని పునర్ వ్యవస్థీకరించి ఆయా డైరెక్టరేట్‌లకు డైరెక్టర్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్ తెలిపారు. డైరెక్టరేట్ ఆఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ (ఐఎస్‌టి)కు ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.బి.టి.కృష్ణను నియమించగా ఇప్పటి వరకు డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ప్రొ.ఏ.ఎం.ప్రసాద్‌ను రిలీవ్ చేశారు. డైరెక్టరేట్ ఆఫ్ ఐటి, ఓఎల్ & ఓడిఎల్‌కు సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.కె.సహదేవయ్యను నియమించగా ఇప్పటివరకు ఐటి & ఇన్‌ఫ్రా డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ప్రొ.ఏ.ఎస్.ఎన్.చక్రవర్తిని రిలీవ్ చేశారు. డైరెక్టరేట్ ఆఫ్ కార్పొరేట్, అలూమ్ని & ఇంటర్నేషనల్ రిలేషన్స్ (సిఏఐఆర్)కు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.ఏ.స్వర్ణకుమారిను నియమించగా ఇప్పటివరకు అలూమ్ని రిలేషన్స్ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ప్రొ.ఎన్.మోహన్‌రావును రిలీవ్ చేశారు. డైరెక్టరేట్ ఆఫ్ ఐక్యూఏసి & కెపాసిటీ బిల్డింగ్‌కు ఈఈఈ విభాగం ప్రొఫెసర్ డా.కె.రవీంద్రను నియమించగా ఇప్పటివరకు ఐక్యూఏసి డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ప్రొ.ఎంహెచ్‌ఎం.కృష్ణప్రసాద్‌ను రిలీవ్ చేశారు. డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్‌కు సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.ఏ.కృష్ణమోహన్‌ను నియమించారు. డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ & సెట్స్‌కు సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.కె.రామును నియమించారు. డైరెక్టరేట్ ఆఫ్ ఎస్ఆర్ఐఐఐసికు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.ఏ.గోపాలకృష్ణను నియమించగా ఇప్పటివరకు ఆర్&డి డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ప్రొ.వి.రవీంద్రను రిలీవ్ చేశారు.

డైరెక్టరేట్ ఆఫ్ ఎవాల్యుయేషన్ (డిఇ)కు ఫిజిక్స్ విభాగం ప్రొఫెసర్ & ఇన్‌ఛార్జి డిఇగా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ.జి.పద్మజా రాణిను నియమించారు.

డైరెక్టరేట్ ఆఫ్ అఫిలీయేషన్స్ & లీగల్ మ్యాటర్స్‌కు ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.ఎన్.బాలాజీను నియమించగా ఇప్పటివరకు డైరెక్టర్, అకడమిక్ ఆడిట్ (డిఏఏ)గా బాధ్యతలు నిర్వర్తించిన ప్రొ.జి.ఏసురత్నం రిలీవ్ చేశారు. డైరెక్టరేట్ ఆఫ్ అకడమిక్స్‌కు సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ & ఐక్యూఏసి డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ.ఎంహెచ్‌ఎం.కృష్ణప్రసాద్‌ను నియమించగా ఇప్పటివరకు డైరెక్టర్, అకడమిక్ ప్లానింగ్ (డిఏపి)గాబాధ్యతలు నిర్వర్తించిన ప్రొ.బి.బాలకృష్ణను రిలీవ్ చేశారు.

ఈ సందర్భంగా డైరెక్టర్‌లుగా నియమితులైన అధికారులకు ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్, రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## 10 గంటల పని విధానంతో కార్మికులను కూలీలుగా మార్చే ప్రయత్నం



**- ఎఫ్ఎన్‌టియు రాష్ట్ర కన్వీనర్ రంబాల సతీష్**

**కాకినాడ, మేజర్ న్యూస్** : రాష్ట్ర క్యాబినెట్ 10 గంటల పని విధానాన్ని తీసుకువస్తూ తీసుకున్న నిర్ణయంపై ఫెడరేషన్ ఆఫ్ నేషనల్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర కన్వీనర్ రంబాల సతీష్ తీవ్రంగా ఖండించారు. గతంలో కూటమి నాయకులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఉపాధి కూలీలు కాదు శ్రామికులుగా గుర్తిద్దాం గౌరవిద్దాం అని ప్రకటన చేయడంపై హర్షించాం కానీ ఇంతలోనే 10 గంటల పని విధానాన్ని తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తారని ఊహించలేదని తెలిపారు. కూటమి నేతల ద్వంద వైఖరిపై మరియు 10 గంటల పని విధానాలపై కాకినాడ పరిశ్రమ కార్మికులు మరియు పోర్ట్ కార్మికులు అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. జులై 9వ తేదీన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని 10 గంటల పని విధానాన్ని మరియు నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని మరియు కోరుతూ కాకినాడ పరిశ్రమ కార్మికుల ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జులై 9వ తేదీన కాకినాడ జిల్లా వ్యాప్తంగా పోర్ట్ పరిశ్రమ కార్మికులు 10 గంటల పని విధానాన్ని తీవ్రంగా ప్రతిఘటించాలని, కూటమి ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే అంతవరకు పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## కొత్త బస్ పాస్‌లు కావల్సినవారు ఐడి నంబర్ జనరేట్ చేసుకోండి

**రామచంద్రపురం, మేజర్ న్యూస్** : బస్ పాస్ మాడ్యూల్ సాఫ్ట్‌వేర్‌ను ఆధునీకరించటం. జరుగుతున్న కారణంగా తేది. 12.06.2025 నుండి 13.06.2025 వరకు బస్ పాస్ కౌంటర్ నందు ఏ విధమైన బస్ పాస్‌లు ఇవ్వబడవు అని, 14-06-2025 నుండి కొత్త బస్సు పాసులు తీసుకోవాలని అనుకున్నవారు విధ్యార్థులు ష్ట్రజూం://ఎబం-జ్ఖుంంశీఅశ్రీఱఅవఘ్ఱజూంతీఎశీఅశ్రీఱఅవ.ఱఅ వెబ్‌సైట్‌లో తమ యొక్క వివరాలు పొందుపరిచి జెనరేట్ అయిన ఐడి నంబర్‌తో వచ్చి మా కౌంటర్ నందు కొత్త పాసు తీసుకొనవలెనని డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మూలపేట గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్** : బుధవారం తెల్లవారు జామున ఉప్పాడ కొత్తపల్లి మండలం, మూలపేటలో కాకినాడ ఎస్పీ బిందు మాధవ్ ఆదేశానుసారం మూలపేట ఏరియాలో సీఐ పిఠాపురం సర్కిల్ ఎస్ఐలు మరియు సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించి సదరు ఏరియాలో అనుమానితులను తనిఖీ చేసి మరియు వారి వద్ద నుండి సరైన పత్రాలు లేని సుమారు 48 ద్విచక్ర వాహనాలను, 2 ఆటోలను సీజ్ చేసినారు. అదేవిధంగా 20 లీటర్ల నాటు సారా సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది. కార్టన్ సెర్చ్ అనంతరం సిఐ పిఠాపురం అక్కడే ప్రజలతో మాట్లాడి ఎవరైనా కొత్త వ్యక్తులు/అనుమానితులు కనిపించిన, ఏదైనా అసాంఘిక చర్యలు జరిగిన వెనువెంటనే ఉప్పాడ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని, అదేవిధంగా అక్కడ నివాసం ఉండే ఇంటి యజమానులు, కొత్త వ్యక్తులకు ఎవరికైనా ఇల్లు అద్దెకిచ్చేటప్పుడు వారి యొక్క వివరాలను పూర్తిగా తెలుసుకోవాలని సూచించినారు.

# ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన పనులకు శంకుస్థాపన



**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్** : రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పూర్తైన పనులను ప్రారంభించు కోవడం, కొత్తగా మంజూరైన వాటికి శంఖుస్థాపనలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. బుధవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం, కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామాంలో భావనారాయణ స్వామి దేవస్థానం నుంచి వాడపల్లి సత్యనారాయణ చేను వరకు, అక్కడ నుంచి సత్తెమ్మ తల్లి గుడి వరకు, తుమ్మలపల్లి అమ్మిరాజు చేను నుంచి జాతీయ రహదారి 216 కాకినాడ బైపాస్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.98 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన పనులకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్..కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పనులు పూర్తై ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్న వాటిని ప్రారంభించుకోవడం, కొత్తగా మంజూరైన పనులకు శంఖుస్థాపనలు చేయడం జరుగుతుందన్నారు. ఈ విధంగా జిల్లా వ్యాప్తంగా సుమారుగా 200 పనులను నేడు గౌరవ శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు సమక్షంలో పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు నిర్వహిస్తున్నమన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గాని సంబంధించి సర్పవరం ఆరు గ్రామాల ప్రజలకు ఉపయోగపడే దాదాపు రెండు కిలో మీటర్ల పొడవైన సీసీ రోడ్లు నిర్మాణం జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ..ఒక సంవత్సరం కాలంగా రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అభివృద్ధిని పరుగులు పట్టించారన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా నేడు గర్వంగా ప్రజల్లోకి వెళ్ళగలుగుతున్నామని ఆయన తెలిపారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో గత సంవత్సర కాలంలో సుమారుగా 370 సీసీ రోడ్లు, ఇరిగేషన్ కాలవల పనులు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకునేందుకు దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోనే ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద ఆర్థిక సహాయం సీఎం చంద్రబాబు నాయుడు అందిస్తున్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా మీని గోకులాలు, పశువులకు నీటి తొట్టెలు నిర్మించుకోవడం జరిగిందన్నారు. ప్రాముఖ్యంగా నేడు శంకుస్థాపన చేసిన సీసీ రోడ్డు ప్రఖ్యాతిగాంచిన భవనారాయణ స్వామి దేవస్థానానికి జాతీయ రహదారి అనుసంధానం చేసే ఉద్దేశంతో నిర్మాణం చేపట్టామన్నారు. భవిష్యత్తులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు.కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లిబాబు, కాకినాడ రూరల్ మండలం తహసీల్దార్ తహసీల్దార్ ఎస్ఎల్ఎన్ కూమారి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కానూరులో గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య భవనాన్ని ప్రారంభించిన మంత్రి దుర్గేష్

–పాల్గొన్న స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శేషారావు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**పెరవలి, మేజర్ న్యూస్** : కానూరు గ్రామంలో జూన్ 11వ తేదీ బుధవారం కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 9 లక్షల 83 వేల రూపాయల అంచనా వ్యయంతో గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య భవనమునకు అదనంగా నిర్మించిన 6 పడకల యూనిట్ భవనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ మరియు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీల్ వినయ్, తాసిల్దార్ డి అచ్యుత కుమారి, ఎంపీడీవో పద్మజ, కానూరు పిహెచ్సి వైద్యులు డా.తేజశ్రీ, డా.కే ధర్మరాజు పంచాయతీరాజ్ డిఇ కె రామ్మోహన్రావు కానూరు సర్పంచ్ భావన మధు పూర్ణచందు, ఎంపిపి కార్చెర్ల సీతారాం ప్రసాద్, ఎంపీటీసీలు, కోలా సీతయ్య నాయుడు, వాకలపూడి వీర్రాజు, బూరుగుపల్లి రాజు,గ్రామ తెదేపా అధ్యక్షుడు ముల్లపూడి రాజేంద్రప్రసాద్, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు రంకిరెడ్డి ప్రసాద్, మండల తెదేపా అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత రహదారులు డ్రైనేజీలే :మంత్రి దుర్గేష్



–స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శేషారావుతో కలిసి సిమెంట్ రోడ్డు ప్రారంభించిన మంత్రి దుర్గేష్

**పెరవలి, మేజర్ న్యూస్** : తమ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత రహదారులు డ్రైనేజీలే అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. జూన్ 11 వ తేదీ బుధవారం పెరవలి మండలం ఖండవల్లి గ్రామం నందు రూ. 68.50 లక్షల అంచనా వ్యయంతో ఎంఎన్ఆర్జీఎస్ నిధులతో నిర్మించిన పంచాయతీ రాజ్ రోడ్డు ప్రారంభోత్సవంతో పాటు మరో నూతన రోడ్డు నిర్మాణనికి శంకుస్థాపన నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపర్యాటక,సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ మరియు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు కలిసి పాల్గొని ఖండవల్లి స్థానిక ఎంపీటీసీ వనచర్ల దివ్యతో కలిసి రోడ్డు ప్రారంభోత్సవం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండలం ప్రత్యేక అధికారి సునీల్ వినయ్, పంచాయతీరాజ్ డిఇ కరటూరి రామ్మోహన్రావు, ఎంపీడీవో పద్మజ, తాసిల్దార్ డి అచ్యుతకుమారి, సిడిపిఓ ,ఈఓఆర్డి సిహెచ్ వెంకటరమణ. ఖండవల్లి గ్రామసర్పంచ్ పులిదిండి నాగరాజు, డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు భూపతరాజు రవివర్మ, మండల తెదేపా అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పెప్పర రవికుమార్, ఇతర కూటమి నాయకులు అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 6 టన్నుల 950 కేజీలు ఎండిఎం సన్న బియ్యం

ఎంఈఓ సత్యనారాయణ దొర

–నేటి నుండి విద్యార్థులకు సన్నబియ్యం వంటకం




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : మండలంలోని 82 పాఠశాలలు, 2 జూనియర్ కళాశాలలకు చెంది 6 టన్నుల 950 కేజీల ఎండి ఎం సన్నబియ్యం జడ్డంగి ఎమ్మెల్ఎస్ గొడౌన్ నుండిబుధవారం తీసుకున్నట్లు ఎంఈవో సత్యనారాయణ దొర తెలిపారు. అలానే బెల్లపుపిండి, రాగిజావ 145కేజీల చొప్పున రిసీవ్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. సన్న బియ్యం,రాగిజావ, బెల్లపు పిండి ఆయా పాఠశాలకు పంపించడం జరిగిందన్నారు.జూన్12నుండి విద్యార్థులకుకూటమి ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం వంటకంవండి రుచికరంగా పెట్టనున్నట్లు ఎంఈఓ తెలిపారు.ఈ మేరకు సన్న బియ్యం వండేందుకు ఎండిఎం వర్కర్లకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 సూరయ్యారెడ్డి, పాఠశాలల హెచ్ఎంలు , సిఆర్పిలు శ్రీను, సతీష్, రెడ్డి, విష్ణు తదితరులు ఉన్నారు.

## కర్రీ వారి పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న మంత్రి దుర్గేష్

–స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు



**పెరవలి, మేజర్ న్యూస్** : తీపర్రు గ్రామంలో జూన్ 11 వ తేదీ బుధవారం స్థానిక ఈడుపుగంటి రత్తమ్మ గారి ధర్మ సత్రం నందు తీపర్రు జనసైనికుడు కర్రి ఆంజనేయులు కుమార్తె పుష్పాలంకరణ వేడుక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ మరియు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు లు కలిసి పాల్గొని దీవెనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జతపాధ్యక్షుడు కృష్ణమ్మ, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పెప్పర రవికుమార్, జనసేన నాయకులు ప్రత్తిపాటి ప్రసాద్ కుమార్ సహా కూటమి నాయకులు పాల్గొన్నారు.

### 6 లక్షల 50 వేలు శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి హుండీ ఆదాయం



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు బుధవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు కార్యక్రమం దేవదాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి తెలుపుతూ 79 రోజులకు గాను రూ.6,50,014/– ల ఆదాయం వచ్చిందని, వీటిలో హుండీల ద్వారా రూ.6,26,788/–, అన్నదాన హుండీల ద్వారా రూ.23,226/– ఆదాయం వచ్చినట్లు అసిస్టెంట్ కమీషనర్ విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కుమార భీమేశ్వర స్వామి ఈఓ బళ్ళ నీలకంఠం, వీఆర్వోలు, పోలీస్ సిబ్బంది, వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా సాక్షిగా




**-నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు పోరాటం ఆగదు**
**-పల్లె పల్లె ఎగరాలి సిపిఐ ఎర్రజెండా**
**-మార్క్స్ ఏంగెల్స్ చూపిన బాటను ఎప్పటికీ మరువం**
**-చికాగో వీధుల్లో చిందించిన రక్తం సాక్షిగా ఎనిమిది గంటల పని దినాన్ని కాపాడుకుంటాం**
**- సీపీఐ సామర్లకోట పట్టణ మహాసభలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు**

**సామర్లకోట,మేజర్‌న్యూస్** : మోదీ చేపడుతున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామని మోదీని ఇంటికి పంపించే వరకు కార్మిక లోకం పోరాడుతుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు తెలిపారు.బుధవారం ఉదయంస్థానికఏఐటీయూసీ కార్యాలయం లో సీపీఐవ పట్టణ మహాసభ మడకల రమణ అధ్యక్షతన జరిగింది అంతకుముందు స్థానిక పాత ఎంఆర్ఓ కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరారు. అనంతరం పార్టీ పతకాన్ని పార్టీ సీనియర్ నాయకులు కట్ట సత్యనారాయణ ఎగరవేశారు.గతమూడు సంవత్సరా లుగా మరణించిన మృతవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ముందుగా తాటిపాక మధు మాట్లాడుతూ నిజమైన ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే సిపిఐ చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కోట్ల మంది గుండెల్లో ఎర్రజెండా నాటిన సిపిఐ ఎర్రజెండా అమరవీరులందరికీ జోహార్లు అని అన్నారు. జూలై 15 16 తేదీలలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయలని మధు పిలుపు నిచ్చారు. కేంద్రంలో నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చి పేద, బడుగు, బలహీన వర్గాల, కార్మిక, కర్షక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని మండిపడ్డారు. దేశ సంపదను తన మిత్రులైన అంబానీ గుజరాత్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని పేర్కొన్నారు. యువతకు రెండు కోట్ల ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తానని నిరుద్యోగ యువతను నరేంద్ర మోడీ మోసం చేశారని ఆయన మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కార్పొరేట్ పెట్టుబడిదారులకు దాసోహం అనేలా కార్మిక చట్టాలలో మార్పు చేయడానికి చూస్తుందని వాటిని కార్మిక సంఘాలన్నీ మరో విప్లవాతకమైన పోరాటానికి సిద్ధమై ప్రతిఘటించాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు గిటుబాటు ధరలు కల్పించకుండ రైతుల నడ్డి విరుస్తున్నారని ఆయన విమర్శించారు. రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని ఆయన ఆరోపించారు. గత ఎన్నికల ముందు నరేంద్ర మోడీ రైతుల వద్దకు వచ్చి ధర్నా చేస్తుంటే రైతులకు సమస్యల పరిష్కరిస్తానని హామీ ఇచ్చి క్షమాపణలు చెప్పి తీరా ఎన్నికల్లో గెలిచిన తర్వాత రైతులను నట్టేట ముంచాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అన్ని రంగాలలో విఫలమైందని ఆయన మండిపడ్డారు.నరేంద్రమోడీ నియంతృత్వవిధానాలను అవలంబిస్తున్నారని వారు అన్నారు. నియంతృత్వ విధానాలను ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.నరేంద్రమోడీ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారని పేర్కొన్నారు.ఇంకా ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పిసత్యనారాయాన కేశవరపు అప్పలరాజు ఏఐటీయూసీ జిల్లా నాయకులు శాఖ రామకృష్ణ, అర్జున రావు కిషోర్ లక్ష్మి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ నూకాలమ్మ దేవస్థాన ఈఓగా రాంబాబు రెడ్డి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థాన కార్యనిర్వాహణ అధికారిగా ఎం.రాంబాబు రెడ్డి బుధవారం విధులలో చేరారు. ఇప్పటివరకు ఇక్కడ ఈఓగా పనిచేసిన ఆర్.సౌజన్య పిఠాపురం శ్రీపాద వల్లభ దేవస్థానం ఇఓగా వెళ్ళడం జరిగింది. నూతనంగా విధులలో చేరిన రాంబాబురెడ్డిని దేవస్థాన సిబ్బంది ఎన్.వి.కామరాజు, బళ్ళ మోహన్, రమణ, సిబ్బంది తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించినవారిలో ఉన్నారు.

# విద్యతోపాటు క్రీడలకు సమ ప్రాధాన్యత





**సమ్మర్ కోచింగ్ ముగింపు సభలో మంత్రి సుభాష్**

**రామచంద్రపురం జూన్ 11**: విద్యార్థులుకు చదువుతోపాటు క్రీడలకు కూడా సమ ప్రాధాన్యతనిచ్చి, జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. రామచంద్రపురం లోని శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా మైదానంలో జరిగిన బాస్కెట్ బాల్ సమ్మర్ కోచింగ్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చిన్ననాటి నుండే ఒక ప్రత్యేకమైన ప్రణాళికతో జీవితానికి బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కూటమి ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నిర్వాహకుల కోరిక మేరకు క్రీడా మైదానంలో విద్యుత్ లైటింగ్, త్రాగునీటి కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. విద్యకు సంబంధించి ఏ సమస్యలు వచ్చినా తాను ముందు ఉంటానని అన్నారు. ఆల్ ఇండియా బాస్కెట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ గన్నమనేని చక్రవర్తి మాట్లాడుతూ గత ఏప్రిల్ 6న ఈ సమ్మర్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేశామని అన్నారు. రెండు నెలలపాటు 120 మంది విద్యార్థులకు బాస్కెట్బాల్ శిక్షణ అందించమన్నారు. త్వరలోనే రామచంద్రపురంలో రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలు నిర్వహిస్తామన్నారు. అనంతరం మంత్రి సుభాష్ చేతుల మీదుగా క్రీడాకారులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉండవల్లి గోపాల్, వెటర్నరీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయలక్ష్మి, పిడి ఎం అప్పన్న, కూటమి నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకం పనులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ ప్రశాంతి

**-అధికారుల పర్యవేక్షణ లోపంపై అసహనం**





**పెరవలి, మేజర్ న్యూస్** : కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో రూ.9.83 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య భవనము పనులు నాసిరకంగా ఉన్నాయని సరైన పర్యవేక్షణ తీసుకోలేదని సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల పై తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకంగా చేసిన ఈ భవనం పనులపై విజిలెన్స్ ఎంక్వైరీ వేస్తానని ఆమె హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నూతనంగా నిర్మించిన “6 పడకల యూనిట్ భవనం” జూన్ 11వ తేదీ బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ మరియు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు తో కలిసి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ప్రారంభించారు. ప్రారంభోత్సవ అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి భవనం లోపట పనులను పరిశీలించారు. భవన నిర్మాణ పనులు నాసికంగా ఉండటం అక్కడక్కడ పగుళ్లు ఏర్పడుతూ ఉండటం చూసి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను పిలిచి నాసిరకం పనులు వారికి చూపించి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే... పర్యావరణానికి మేలు

**- ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ ఆలీషా**



**పిఠాపురం, మేజర్‌న్యూస్** : ప్రకృతి వ్యవసాయంతోనే పర్యావరణానికి మేలు కలుగుతుందని విశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ ఆలీషా అన్నారు. ఏరువాక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని పిఠాపురం, కాకినాడ రోడ్ నందలి నూతన ఆశ్రమ ప్రాంగణంలో బుధ వారం ఏర్పాటుచేసిన సస్యవృద్ధి బీజారోపణోత్సవం కార్యక్రమంలో అమర్ ఆలీషా మాట్లాడుతూ వ్యవసాయానికి భూమిని సిద్ధం చేసుకునే సమయంలో జరుపుకునే వేడుక ఎరువాక పౌర్ణమి అని, ఏరువాక కార్యక్రమాన్ని గత 6 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన సభలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న విశిష్ట రైతులు దారపు రెడ్డి వెంకన్న, (ఎల్. అగ్రహారం.) దార్లంక సూరిబాబు (మల్లేపల్లి) యాంద్ర చంద్రావతి (రఘుదేవపురం) దాసరి పెద్దనాగేశ్వరరావు (బావాజి పేట) గుళ్ళపల్లి వీరభద్రరావు(ఇసుక పల్లి ఉప్పరగూడెం)లను ఘనంగా సత్కరించారు పరబ్రహ్మ మొహియద్దీన్ బాద్షా ఆధ్యాత్మిక వ్యవసాయం 2025 పురస్కారాన్ని పశ్చిమగోదావరి జిల్లా చీమలవారి గూడెం నకు చెందిన ఆధ్యాత్మిక ప్రకృతి వ్యవసాయదారుడు, శిక్షకుడు ప్రచారకర్త, చీమల వెంకటేష్ కు అందజేసి పదివేల రూపాయల నగదు పురస్కారాన్ని, జ్ఞాపికను బహుకరించి ఘనంగా సత్కరించారు.

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త నడింపల్లి రామగోపాల వర్మ,అంబాజీపేట హార్టికల్చర్ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.బి.వి చలపతి, ప్రకృతి వ్యవసాయ నిపుణులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ జాయింట్ సెక్రెటరీ వాసంశెట్టి సత్య నారాయణమూర్తి, గోలి సుభాష్, పృధ్వీరాజ్ కఠారి, పొట్రు శశికాంత్, కెప్టెన్ అజ్జరపు మల్లికార్జున రావు, ఎస్సార్ కార్పొరే షన్ మాజీ సీఈవో జి.వి. కృష్ణంరాజులు గోఆధారిత ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పీఠం సెంట్రల్ కమిటీ సభ్యులు ఎవివి. సత్యనారాయణ, ఎన్ టి వి. వర్మ, పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, అహ్మద్ ఆలీషా, హుస్సేన్ షా, పీఠం మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ, కోరుపల్లి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మానసిక అనారోగ్యం, మేధో వైకల్యం ఉన్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకంపై న్యాయ విజ్ఞాన సదస్సు




రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ : బుధవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీలక్ష్మినల్సా "బాల బాలికలకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం, 2024" మరియు "మానసిక అనారోగ్యం మరియు మేధో వైకల్యం ఉన్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం, 2024" పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశం కార్యదర్శి మాట్లాడుతూ 6 నుండి 14 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య పొందడం వారికి రాజ్యాంగం కల్పించిన హక్కు ఈ వయస్సులో ఉన్న పిల్లలను విద్యాభ్యాసానికి దూరం కాకూడదని, వివిధ కారణాల చేత ప్రాథమిక విద్యకు దూరమవుతున్న పిల్లలను గుర్తించి వారిని బడికి పంపించే దిశగా చర్యలు ముమ్మరం చేయాలని అన్నారు. ఈ మేరకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ శాఖల సమన్వయ కృషితో పిల్లలను కాపాడి వారికి అవసరమైన సహాయం అందించాలని పేర్కొన్నారు. పిల్లల హక్కులకు భంగం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, పిల్లల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు, వ్యవస్థలు మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిల్లలందరికి మంచి విద్య, స్వేచ్ఛగా జీవించే పరిస్థితులను కల్పించడం అందరి బాధ్యత అని న్యాయమూర్తి తెలియజేశారు. బాల దివ్యాంగుల పరిరక్షణ కోసం వారికి సమకూర్చవలసిన సేవలు అనగా విద్యా, వైద్య ఆరోగ్యాం మొదలైనవి అందించాలని, వాటికి దూరం కాకూడదని, వివిధ కారణాల చేత వారి హక్కులు పొందని యెడల సంబంధిత డిపార్ట్మెంట్ వారు వారికి చేయూత ఇవ్వాలని ప్రభుత్వం అందించే వివిధ పథకాలు వారికి అందించే దిశగ పిల్లల సంక్షేమం కోసం పని చేసే ప్రతి డిపార్ట్మెంట్ వారు వారికి సహకరించాలి అన్ని కోరారు. పిల్లలకు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవల గురించి వివరించారు. అనంతరం కార్యదర్శి గారు వివిధ శాఖల ప్రభుత్వ అధికార్లు తో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు ప్రజలకు అందించవాల్సిన చట్టపరమైన హక్కులు గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్యదర్శి శ్రీలక్ష్మి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఈ పథకాలు వారికి అమలుచేయడం లో ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధత కలిగి బాధ్యతలను నిర్వహించాలని ఆయా వర్గాల వారికి అవగాహన కలిపించడం పై ప్రత్యేక దృష్టి కలిగి ఉండాలి అని అన్నారు. ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు. వారికి ఎలాంటి న్యాయ సమస్యలున్నా పారా లీగల్ వాలంటీర్ల ద్వారా సంస్థకు తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో రాజమహేంద్రవరం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ డాక్టర్ హరి చంద్ర గారు , డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ లీగల్ ఆఫీసర్ శ్రీమతి శ్రీ గౌరి, రాజమహేంద్రవరం డిప్యూటీ తాహసీల్దార్ వి. శ్రీనివాస రావు , విద్యా శాఖ అధికారి కనకబాబు గారు, వెల్ఫేర్ ఒఫ్ దిఫ్ఫెరెంట్లీ ఎబ్లేడ్ సూపరింటెండెంట్ రాజు , లీగల్ అయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సభ్యులు, రెవెన్యూ శాఖ అధికార్లు, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ అధికార్లు, కార్మిక శాఖ అధికార్లు, విద్యా శాఖ అధికార్లు, పోలీసు అధికార్లు, ఆషా వర్కర్స్ పాల్గొన్నారు. స్వచ్ఛంద సంస్థల సభ్యులు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# యజమానులు తమ పశువులను రహదారులపై వదిలేయవద్దు



**కాకినాడ, మేజర్ న్యూస్** : కాకినాడ నగరంలోని పశువులు యజమానులు తమ పశువులను రోడ్ల పైకి వదిలివేయడం వల్ల, రోడ్డు ప్రమాదాలు జరిగి పశువులకు, తీవ్రమైన గాయాలు కలుగు తున్నవి. కొన్ని సందర్భములో పశువులు చనిపోవడం కూడా జరుగుతున్నది. సదరు రోడ్ ప్రమాదాలలో వాహనదారులకు, మరియు పశువులకు తీవ్రమైన గాయాలు కలుగుతున్నాయి మరియు వాహనాలకు కూడా డామేజ్ జరుగుతున్నాయి. ఈ పశువుల విషయంలో కాకినాడ ప్రజలు నుండి అనేక పిర్యాదులు పోలీసు వారికి అందుతున్నాయి. కావున పశువుల యజమానులు దీనిని గమనించి మీ పశువులను రోడ్డుపైకి వదలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసినదిగా కోరుచున్నట్లు కాకినాడ సబ్ డివిజనల్ పోలీసు అధికారి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఇకపై పశువులను రోడ్ పైకి వదిలిన యెడల కాకినాడ మున్సిపల్ అధికారుల సహాయంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సదరు పశువులకు తరలించడం జరుగుతుందని, కావున కాకినాడ పశువుల యజమానులు దీనిని గమనించగలరని మనవి చేయడం జరిగింది.

---

# ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలి

### జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : శరీరానికి సమతుల్యతో పాటు దృఢత్వాన్ని అందించే యోగాపై.. ప్రజలకు విస్తృత స్థాయిలో శిక్షణ, అవగాహన కార్యక్రమాలను యోగాంధ్ర ద్వారా నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు తెలిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ వద్ద బుధవారం జరిగిన యోగాంధ్ర 2025 కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, డిస్ట్రిక్ రెవెన్యూ ఆఫీసర్ టి. సీతా రామమూర్తి పాల్గొని యోగాసనాలు అభ్యస కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం జాయింట్ కలెక్టర్ ప్రసంగిస్తూ.. ప్రతిరోజు యోగా, వ్యాయామం చేయటం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న యోగాసనాల కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఆరోగ్యాంధ్ర సాకార దిశగా ఈ యోగాంధ్ర కార్యక్రమం ముందుకెళ్తోందని, ఇదే స్ఫూర్తితో ఈనెల 21 న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమష్టిగా అడుగు లేద్దామన్నారు. అనంతరం డిస్ట్రిక్ రెవెన్యూ ఆఫీసర్ సీతా రామమూర్తి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన సమాజ నిర్మాణం లక్ష్యంగా ఈనెల 21 వరకు.. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. చివరి రోజున జిల్లాలో 5 లక్షల మందితో 50 కి పైగా ప్రదేశాలలో నిర్వహించేలా సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 14 న మాక్ డ్రిల్ గా నిర్వహించబోతున్నట్లు వెల్లడించారు. భారతదేశ వారసత్వ సంపదైనా యోగాను అభ్యసించడం ద్వారా మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండవచ్చని సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి. శైలజా వల్లి, ఎస్ఈ(ఇంజనీరింగ్) ఎం.సీహెచ్. కోటేశ్వరరావు, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, సీఎంఎం రామలక్ష్మి, అకౌంటెంట్ పి.వి.బి.రమణరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, ఎస్ ఈ విద్యుత్ టి.తిలక్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా పోటీలలో పాల్గొని ప్రతిభను చాటండి

### - జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్





**అమలాపురం, మేజర్ న్యూస్** : యోగాంధ్ర మాస ఉత్సవాలలో భాగంగా యోగాపై అభిరుచి ఉన్నవారు యోగ పోటీలలో పాల్గొని యోగా పట్ల ఉన్న ప్రతిభను చాటుకుని జిల్లా యొక్క పేరు ప్రఖ్యాతులు దేశస్థాయిలో ఇనుమడింపజేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక గోదా వరి భవన్ నందు నిర్వ హించిన జిల్లా స్థాయి యోగా పోటీలలో, షోలో యోగ పోటీలకు 10-18 మధ్య వయసు గల వారు 8 మంది పాల్గొనగా,19- 35 మధ్య వయసుగల వారు ముగ్గురు, 35 సంవత్సరాలు పైబడిన వారు నలుగురు పాల్గొ న్నారని జిల్లాకలెక్టర్ తెలిపారు. స్థానిక గోదావరి భవన్ నందు యోగ పై ఆసక్తి ఉన్నవారు ఈనెల 14 వరకు హాజరై యోగ పోటీలలో పాల్గొని ప్రతిభ ను కనబరిచి విజేతలగా నిలవాలని ఆయన తెలిపారు ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ఈ నెల 21వ తేదీ విశాఖ పట్నం లో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో యోగా లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. యోగ పై పాటలు పాడిన వారికి లక్ష వరకు బహుమతి ప్రధానం ఉం టుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ యొక్క యోగ పోటీల నిర్వహణలో యోగా గురువులను న్యాయ నిర్ణేతలుగా నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారులు డాక్టర్ కె.విజయ కుమారి, డాక్టర్ డాక్టర్ శ్యాంసుందర్, డాక్టర్ కనకదుర్గ, జి.దుర్గాప్రసాద్, సిహెచ్.ఉషారాణి, డి.శాంత కుమారి, కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బడులు తెరిచే వేళ... ఆటోడ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి- ఎస్సై మౌనిక



పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ : వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తెరిచే సమయం ఆసన్నం కావడంతో ఎస్సై వి.మౌనిక పట్టణం,మండలంలోని పలువురు ఆటో యూనియన్ నాయకులకు, ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ఆటో డ్రైవర్లకు పలు సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. పాఠశాలలకు విద్యార్ధులను తీసుకు వెళ్ళడం,తిరిగితీసుకురావడంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పరిమితికి మించి పిల్లలను ఆటోలో తరలించకూడదని, పిల్లలను ఆటో దించి రోడ్డు దాటే సమయంలో ఇతర వాహనాల వల్ల ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనం నిర్లక్ష్యంగా నడపడం, పరిమితికి మించి వేగంగా నడపడం క్షమించరాని నేరంగా ఎస్సై మౌనిక స్పష్టం చేశారు. అలాగే ఆటోలకు సంబంధించిన రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పూర్తిస్థాయిలో ఉండాలని తెలిపారు. ఆటో యూనియన్ నాయకులు పాఠశాలలకు పిల్లలను తీసుకువెళ్ళే ఆటోలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రధానంగా తల్లితండ్రులు పిల్లలను ఆటోలో పంపేటప్పుడు తగిన జాగ్రత్తలు వారికి చెప్పడంతో పాటు, ఆటో డ్రైవర్ పరిస్థితిపై విచారణ చేయాలన్నారు. ప్రమాదాల నివారణకు అందరూ పోలీస్‌లతో సహకరించాలని, ఎస్సై మౌనిక తెలిపారు.

# రెడ్ బుక్‌లో ఉన్నది రాజ్యాంగం కాదు..గత ప్రభుత్వంలో నేరాలు చేసిన నేరస్థుల చిట్టా

**– ఏడాదిగా రాష్ట్రంలో అమలవుతున్నది అంబేద్కర్ రాజ్యాంగమే**
**– టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సుంకర పావని**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** రెడ్ బుక్‌లో ఉన్నది రాజ్యాంగం కాదని గత ప్రభుత్వంలో నేరాలు చేసిన నాయకుల చిట్టా అని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సుంకర పావని అన్నారు. గత వైసిపి అరాచక పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ప్రతిపక్ష నాయకులను హేళన చేస్తూ,అసెంబ్లీ పరువు తీస్తూ,ప్రజాస్వామ్యాన్ని నవ్వులపాలు చేసి నాయకులు అని చెప్పుకునే నేరస్తుల ఛీట్టాను యువనేత నారా లోకేష్ బాబు రెడ్ బుక్కులో పొందుపరచడం జరిగిందని దానిలో నేరస్తుల పేర్లు మాత్రమే ఉన్నాయని, నేరం చేసినవారే ఆరెడ్ బుక్కును చూసి భయపడుతున్నారని అన్నారు.

నేరం చేసిన ప్రతి వ్యక్తిని చట్ట ప్రకారం శిక్ష పడాల్సిందే అని రాజ్యాంగం చెబుతుందని, దానినే కుటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఆమె అన్నారు. నేరస్తులకు శిక్షలు పడినప్పుడే ప్రజాస్వామ్యంపై రాజ్యాంగంపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం యొక్క ధ్యేయం ప్రజలకు ప్రభుత్వం పట్ల రాజ్యాంగం పట్ల నమ్మకాన్ని కలిగించడమే అని అదే రాష్ట్రంలో అమలు చేస్తున్నారని ఆమె అన్నారు. ఏ ఒక్క నేరస్తుడు శిక్ష నుండి తప్పించుకోకూడదనే ఉద్దేశంతోనే ప్రతి నేరస్తుని చిట్టాను రెడ్ బుక్కులో రాయడం జరిగిందని అది చూసి గత ప్రభుత్వంలో నేరాలు చేసిన ప్రతినాయకుడు బెంబేలెత్తుతున్నారని అన్నారు. తప్పు చేయనప్పుడు భయపడాల్సిన పని లేదని, తప్పుడు వ్యక్తులకు మాత్రమే ఆ భయం పట్టుకుందని అన్నారు. ప్రజలు తమపై పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయకత్వంలో, పవన్ కళ్యాణ్ సహకారంతో యువ నాయకుడు లోకేష్ మేధస్సుతో ప్రణాళికా బద్ధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి సుపరిపాలన అందిస్తున్నారని, ఇది మంచి ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం అని ప్రజలు ఇప్పటికే ప్రభుత్వంపై నమ్మకంతో ఉన్నారని, రానున్న రోజుల్లో మరింత మెరుగైన పాలన రాష్ట్రంలో ప్రజలు చూస్తారని విశ్వాసాన్ని సుంకర పావని వ్యక్తం చేశారు.

# పోరాటాల ద్వారానే ప్రజా హక్కులు సాధించాలి



**–న్యాయవాది చలపతి**

**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** పోరాటాల ద్వారానే ప్రజా హక్కులను సాధించవచ్చని ప్రముఖ న్యాయవాది చలపతి అన్నారు. బుధవారం ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో సిపిఐఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ నివాసానికి రాష్ట్ర హైకోర్టు న్యాయవాది మెడబలిమి చలపతి ఆహ్వానించారు.ఈసందర్భంగా నియోజక వర్గంలో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా నాగార్జున యూనివర్సిటీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు హైకోర్టు న్యాయవాది మెడబలిమి చలపతి రావును కొసిరెడ్డి గణేష్ కార్యకర్తలతో కలిసి ఆయన్ని పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో హైకోర్టు న్యాయవాది చలపతి మాట్లాడుతూ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోసిరెడ్డిగణేష్ పేదల పక్షాన పోరాడే యోధుడని కొనియాడారు. ఎంతోమంది నిరుపేదల హక్కుల కోసం పోరాటం చేసి పేద ప్రజలకు గూడు నిర్మించేందుకు ప్రభుత్వలతో పోరాడి న్యాయస్థానాల ద్వారాఎంతోమందికి ఇల్లు నిర్మించిన వ్యక్తిగా నిలిచారన్నారు. పేద ప్రజలకు రాష్ట్ర హైకోర్ట్ నందు భరోసా కల్పించారన్నారు. కోసిరెడ్డి గణేష్ మాట్లాడుతూఏలేశ్వరంతో పాటు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై అనుకూలంగా తీర్పులు వచ్చాయంటే అది చలపతిగారి కృషి అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గండేటి కిషోర్. రెడ్డి ఆనందపాల్. దాడిశెట్టి వీరబాబు. గండేటి నాగమణి. పాకలపాటీసోమరాజు. పలు ప్రజా సంఘాలు నాయకులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పింఛన్లలో భారీ కోత పెట్టే ప్రయత్నం సరికాదు



**– అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** దివ్యాంగుల పింఛన్లలో భారీ కోత పెట్టే దిశగా కూటమి ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదని అఖిలభారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు ఖండించారు. కాకినాడలో నగరంలో ఆర్అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పింఛన్లు తనిఖీ పేరుతో రాష్ట్రంలోని దివ్యాంగులను ప్రభుత్వం అవమానిస్తుందని ఆరోపించారు. పింఛన్ల తనిఖీకి హాజరయ్యే క్రమంలో అనేకమంది దివ్యాంగులు ఆసుపత్రి పాలవుతున్నారని విచారం వ్యక్తం చేశారు.ఇటువంటి విధానాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడనాడి దివ్యాంగులకు తగిన ప్రాధాన్యతను ఇచ్చి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి భరత్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కరప మండలం ముమ్మిడివరం మండలంలో మానసిక మహిళ దివ్యాంగులపై అత్యాచార ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. జరిగిన సంఘటనపై రాష్ట్ర హోంమంత్రి ఇప్పటి వరకు స్పందించకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు. దివ్యాంగులపైన దాడులు అధికమయ్యాయని వాటిని నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని,ముప్పై ఐదు కేజీల బియ్యం పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని,2016 దివ్యాంగుల హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే తమిళనాడు రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని నామినేటెడ్ పదవుల్లో దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని, 40 శాతం వైకల్యం ఉన్న ప్రతి దివ్యాంగునికి ప్రభుత్వ రవాణా వ్యవస్థలో రాయితీ కల్పించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ కార్యదర్శి ముత్యాల పోసి కుమార్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు పలివెల రాజు, ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు సూరంపూడి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## పలువురు మున్సిపల్ అధికారులు జాయినింగ్




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సాధారణ బదిలీలలో భాగంగా మున్సిపల్ ఏఈగా పి.వి.సుధాకర్, మున్సిపల్ ఆర్వోగా ఎస్.అచ్యుతరాజులు బుధవారం విధులలో చేరారు. వీరు మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం నూతనంగా విధులలో చేరిన మున్సిపల్ అధికారులను ఆయా విభాగాల సిబ్బంది కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర రామారావు, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్డు ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అమలాపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని నడిపూడి గ్రామంలో సిసి రోడ్డును ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావు బుధవారం ప్రారంభించారు. అనంతరం అంగన్వాడీ భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అధికారి జయలక్ష్మి, బొర్రా ఈశ్వరరావు, నల్లా స్వామి, బోనం సత్తిబాబు, నల్లా మల్లిబాబు, దున్నాల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# కూలిన కాజ్ వే

**–వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి...**
**–మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జి చిన్నాలమ్మ**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు సమీపంలో కాజ్ వే కూలిందని తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని మాజీ జడ్పిడిసి కోసూరు బుచ్చి చిన్నాలమ్మ కోరారు. ఉర్లాకులపాడు నుండి జి. శరభవరం పోవు తారురోడ్ లో కాలువపై తూరలుతో వేసి న కాజ్ వే ఇటీవల వచ్చిన వరద ఉధృతికి కొట్టుకు పోయింది. కాలువ ఉధృతి ఎక్కువగా వుండడం తో తూరలు కాకుండా స్లాబ్ వంతెన నిర్మించాలని ఎస్టిమేట్ శాంక్షన్ తూరలు మాత్రమే ఉన్నాయని అధికార్లు, కాంట్రాక్టర్లు తూరలతో కాజ్ వే నిర్మించారు. 2020లో వరద ఉధృతికి తూరలు ప్రక్క మట్టి కొట్టుకుపోవడం ప్రారంభించింది. అప్పటి నుండి ఇంజనీరింగ్ ,మండల అధికార్లకు బరువు వాహనాలు వెళితే కూలిపోతుందని పలు మార్లు అధికార్లకు చెప్పి సమస్య పరిష్కరించాలనిలేకుంటే గిరిజనులు ఇబ్బంది పడతామని చెప్పడం జరిగింది. అయినా అధికారులు పట్టించుకోలేదు. ఈరోజు జి.శరభవరం లో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి మెటల్ , ఇసుక లారీలు రావడంతో బరువుకు కాజ్ వే కూలిపోయింది. వెంటనే మరమ్మతులు చేపట్టకపోతే రాబోయే వర్షాల్లో వాగు ఉధృతికి పాక్షికంగా మిగిలిన కాజ్ వే కూడా పూర్తిగా కూలిపోయి గిరిజన గ్రామాలైన కోసూరివారివీధి, మేలినవారివీధి, జి. శరభవరం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయని మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జిచిన్నాలమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు యుద్ధప్రాతిపదికన తక్షణమేచర్యలు చేపట్టి మరమ్మతులు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కోసూరి మల్లిరెడ్డి, దోమాదుల వీరబాబు, కోసూరి వీరబాబు, మంగా వీరబాబు, కోసూరి లోవవీరవెంకటరెడ్డి, కోసూరి వీరబాబు, కాకూరి మంగారావు తదితరులు ఉన్నారు.